# విద్యుత్ ప్రమాదానికి గురైన సిద్ధలింగయ్య ఆసుపత్రి నుండి డిశ్చార్జ్

**పరామర్శించి రూ.3లక్షల50వేలు ఆర్థిక సహాయం ఇప్పించిన బిసివి అధ్యక్షులు,హై కోర్టు న్యాయవాది శివరామకృష్ణ**



సిద్ధలింగయ్యను పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తున్న శివరామకృష్ణ

పెనుకొండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లిలోని సప్తగిరి కాలనిలో ఏప్రిల్18న పెయింటింగ్ వర్క్ చేస్తూ విద్యుత్ ప్రమాదానికి గురై బెంగళూరు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సిద్ధలింగయ్య ఆదివారం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు.మంచేపల్లి లోనీ ఇంటి వద్ద సిద్ధలింగయ్య విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ,రాయలసీమ ఉపాధ్యక్షులు చల్లాపల్లి ఈశ్వర్,బిసివి బృందం మల్లికార్జున(బుల్లెట్), నాగరాజు, రామాంజినేయులు,పందిపర్తి మూర్తి,మంచేపల్లి యువకులు సునీల్,మల్లేష్, నాగేంద్ర, అనిల్,మైలరప్ప, చిరంజీవి, బాబు, రమేష్, భాస్కర్, జి.మైలారి, గ్రామస్థులు జె.మల్లికార్జున, అంజినప్ప,యస్.మల్లికార్జున,చిన్న మల్లప్ప ,సుబ్బమ్మ, కే.గంగప్ప.ఏ.రామాంజినేయులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భముగా సిద్ధలింగయ్య, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ "సిద్ధలింగయ్య" కు విద్యుత్ ప్రమాదం జరిగినప్పటి నుండి అన్ని రకాలు సహాయ సహకారాలు అందించి,మాకు రూ.3.5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించడానికి కృషి చేసిన బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ కి బహుజన చైతన్య వేదిక బృందానికి కుటుంబం తరుపున, గ్రామస్థుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళపై దాడి

రామగిరి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండలంలోని పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన శాంతమ్మ అనే మహిళపై అదే గ్రామానికి చెందినముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడిన సంఘన సోమవారం జరిగింది. శాంతమ్మ గొర్రెల కోసం వేరుశనగ పొట్టును సురేష్ ఆవులు తోలి మేపుతుండగా అది కొన్నపొట్టు మళ్లీ మేపుతున్నావంటూ అతనిని ఆదివారం మందలించింది. దీంతో అక్కడ ఒకరినొకరు మాటలతో గొడవకు దిగిపక్కనున్నవారు సర్దిచెప్పడంతో వెళ్లిపోయారు.తిరిగి సోమవారం ఉదయం సద్దితీసుకునిశాంతమ్మ గొర్రెల్లోకి వెళ్తుండగాసురేష్ ఇంటి వద్దకు వెళ్లగానేసురేష్, అతనితల్లికిష్ణమ్మ ఆనంద్ అనే వ్యక్తులు ఆవమెపై దాడికి పాల్పడ్డారు. తలకు గాయాలై ఆమె దుస్తులు కూడా చిరికిపోయే విధంగా దాడి చేశారు.వెంటనే ఆమె రామగిరి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# పంచాయతీలకు చెత్త సంపద సమకూరేది ఎన్నడో...?

వజ్రకరూరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త



పందికుంటలో నిర్వహణ లేకుండా పడి ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి

గ్రామీణ ప్రాంతాలలో మరుగుపరిచి పంచాయతీలకు ఆదాయాన్ని సృష్టించడమే లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమం చెత్త నుండి సంపద తయారీ (ఎస్ డబ్ల్యూ పిసి). ఇళ్ల నుండి సేకరించిన వ్యర్థాలను తడి చెత్త,పొడి చెత్తగా విభజించి ఎరువుగా మార్చి విక్రయించాల్సి ఉంటుంది. తద్వారా వచ్చే ఆదాయంతో గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు ఆదాయాన్ని ఖర్చు చేయాల్సి ఉంటుంది. రసాయనిక ఎరువులతో నిండి భూసారాన్ని కోల్పోయిన భూములకు జవసత్వాలను నింపేందుకు వానపాముల ఎరువు ( వర్మీ కంపోస్టు) తయారుచేసి విక్రయించాల్సి ఉంటుంది. అయితే అధికారులు గ్రామీణ ప్రాంతాలు వీటిని అమలు చేయడం లేదు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన పిసి కేంద్రాలు ఊరి బయట దిష్టిబొమ్మల మారిపోయాయి. మేజర్ పంచాయతీగా చెప్పుకునే వజ్రకరూరు గ్రామపంచాయతి, గదే హోతూరు గ్రామపంచాయతీలకు ఇప్పటివరకు ఎస్ డబ్ల్యూ పిసి లేకపోవడం గమనార్హం. అధికారుల పర్యటనలప్పుడు హడావుడి తప్ప మిగిలిన సమయాలలో విడిపోయి పెద్దగా దృష్టి సారించుకపోవడంతో గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడికి అక్కడ చెత్త పేరుకు పోతుంది ప్రజల యొక్క అభిప్రాయాన్ని తీసుకుంటున్నప్పటికీ అధికారులు తమకు అనుకూలంగా ఒకటి నొక్కలంటూ వేడుకోవడమే తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం పనులు చేయడం లేదు. పందికుంట గ్రామంలో రహదారుల మీద మురుగునీరు ప్రవహిస్తూ పరిసర ప్రాంతాల అపరిశుభ్రంగా మారడంతోపాటు, చెత్త సంపద తయారీకేంద్రం నిర్వహణ అధ్వానంగా ఉంది. ఉన్నతాధికారులు కేవలం కాగితల మీదనే ఆధారపడి, క్షేత్రస్థాయిలో పర్యటన లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సంపద తయారీ కేంద్రాలు మూలకు చేరుతున్నాయి.



రోడ్డు మీద ప్రవహిస్తున్న మురుగునీరు

# ప్రకృతి వ్యవసాయంపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం.

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయ పై అవగాహన కలిగిస్తున్న ఏడిఏ లక్ష్మణ నాయక్

క్రిమిసంహారక మందులు పిచికారి చేయకుండా ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన వాటికి పిచికారి చేసి పంటలను సంరక్షించుకోవడంతో ప్రకృతి సిద్ధంగా పండించిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్ పేర్కొన్నారు. సోమవారం ధర్మవరం మండలం రేగాటిపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై రైతు సేవాకేంద్ర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ మరియు హాఫ్ మూన్ మోడల్స్,ఏ గ్రేడ్ మోడల్ గురించి వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది...ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానంలో వర్షాభాగం పరిస్థితులు ఉన్నప్పుడు ఐదు ప్రధాన పంటలకు సంబంధించిన విత్తనాలను మరియు బయో డైవర్సిటి కి సంబంధించిన విత్తనాలు బీజామృతం ,బంకమన్ను పొడి ,ఘనజీవామృతం మరియు బూడిదలతో లేపనం చేసి విత్తడం జరుగుతుంది .దీనివల్ల విత్తనాలు మొలకతే గుణం దెబ్బతినకుండా



ప్రకృతితో సాగుచేసిన పంటను పరిశీలిస్తున్న అధికారులు

# అభివృద్ధే ఆకర్షణ.. బీజేపీలోకి వరుసగా చేరుతున్న కుటుంబాలు

**తంబాపురంలో 20కి పైగా కుటుంబాల బీజేపీ లోకి చేరిక**

**వాగ్దానాలు కాదు.. ఫలితాలే మా పాలసీ!- హరీష్ బాబు**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు

బత్తలపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



పార్టీలోకి చేరిన వారితో మంత్రి కార్యాలయం ఇన్చార్జ్

బత్తలపల్లి మండలం, తంబాపురం గ్రామంలో సోమవారం రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. వైఎస్సార్సీపీకి చెందిన స్థానిక నాయకులు బ్యాళ్ల ఆదినారాయణ, రవీంద్ర ఆచారి ఆధ్వర్యంలో సుమారు 20కి పైగా కుటుంబాలు భారతీయ జనతా పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు తంబాపురం గ్రామంలో మనఊరు – మనజెండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక బీజేపీనాయకులతో కలిసి హరీష్‌బాబు బీజేపీజెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవలు , బీజేపీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై అనేక కుటుంబాలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి బీజేపీ తరఫున హృదయపూర్వక స్వాగతం తెలిపారు. అలాగే మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా రైతుల అభివృద్ధి కోసం బత్తలపల్లి మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు, సంస్కృతి సేవా సమితి సౌజన్యంతో 1000 మందికి ఉచిత కంటి పరీక్షలు, 396 మందికి కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలు,కార్యక్రమాల వల్ల ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి మండలం బీజేపీ అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు,మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోటి సుధా, మాజీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, బత్తలపల్లి మండలం సింగిల్ విండో చైర్మన్ ఆకులేటి వీరనారప్ప, డీ చెర్లోపల్లి నారాయణస్వామి, బీజేవైఎం నరేష్, కప్పల సుదర్శన్, కావేటి మల్లికార్జున, వెంకటేశ్వర్లు చౌదరి, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాద్రినాయుడి పాలన మనకు మార్గదర్శకం

ధర్మవరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మాట్లాడుతున్న డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి

మహనీయులు రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు పాలన మనకు మార్గదర్శకమని కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకరరెడ్డి అన్నారు. వెంకటాద్రినాయుడు జయంతిని కళాశాలలో సోమవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ..వెంకటాద్రినాయుడు మహోన్నత వ్యక్తిత్వాన్ని స్మరించుకోవడం ఆయన కృషి, నవ్యాంధ్రకు ప్రత్యేక వరమన్నారు. ఆయన పరిపాలనలో గుంటూరు, కృష్ణా ప్రాంతాల ఆర్థికంగా, సాంస్కృతికంగా, ధార్మికంగా అభివృద్ధి చెందాయన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చిట్టెమ్మ, ఆధ్యాపకులు గోపాల్నాయక్, పావని, భువనేశ్వరి, సరస్వతి, పుష్పావతి, ఆనంద్, మీనా, ధనుంజయ పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైన అరటి తోట

**నష్టపోయిన రైతు పుల్లా దామోదర్ రెడ్డి**



అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలి బూడిదైనా అరటి తోట

తాడిమర్రి ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)



ప్రమాదానికి గురైన అరటి తోటను చూపుతున్న రైతు దామోదర్ రెడ్డి

మండల పరిధిలోని పుల్లా నారాయణ పల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో పుల్లా దామోదర్ రెడ్డి కి చెందిన 2.50 ఎకరాల అరటి తోట తో పాటు డ్రిప్ పరికరాలు పి వి సి పైపులు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. పుల్ల దామోదర్ రెడ్డి తనకున్న పొలంలో సుమారు నాలుగు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి అరటి తోటను సాగు చేశారు. గత 20 రోజుల క్రితం కొంత పంట కోత కోయగా గిట్టుబాటు ధర లేక కేవలం లక్ష ఇరవై వేల రూపాయలు మాత్రమే రైతు చేతికి వచ్చింది. ఇంకా సగం పంట తోటలోనే ఉన్న సమయంలో సోమవారం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్ని ప్రమాదంలో తోట మొత్తం కాలి బూడిదవడంతో రైతు దామోదర్ రెడ్డి కన్నీరు మున్నీరయ్యారు. పెట్టిన పెట్టుబడి కూడా చేతికందని పరిస్థితుల్లో అగ్ని ప్రమాదం జరగడం ఆ కుటుంబానికి తీవ్ర నష్టం కలిగించింది. అరటి పంట సాగు కోసంఅప్పులు చేసి ఆర్థికంగా చితికిపోయిన రైతు పుల్లా దామోదర్ రెడ్డిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని పుల్లా నారాయణ పల్లి గ్రామస్తులు తోటి రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

తొలకరి వర్షాలు పడినప్పుడు విత్తనాలు మొలకెత్తడం జరుగుతుంది. సంవత్సరం పొడుగునా పంటలతో భూమి కప్పి ఉంచడం జరుగుతుంది. హాఫ్ మూన్ మోడల్ వలన భూమి కోత గురి కాకుండా వర్షపు నీరు నిల్వ ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, ఏఈఓ అశ్విని, రైతు సేవ కేంద్ర సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆదినారాయణ, హరికుమార్, ఓబులేసు, పకీరప్ప ,ఉగ్ర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోండి -జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



వికలాంగుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందే ఫిర్యాదులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుండి 80 పిటీషన్లు స్వీకరించారు. ప్రజలు అందించిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, చట్ట పరిధిలో న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు చేసేందుకు విచ్చేసిన వికలాంగుల వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి వారి సమస్యలను ఓపికగా విన్నారు. వారి ఇబ్బందులను తెలుసుకుని, వెంటనే పరిష్కార దిశగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని, అందిన ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా పరిశీలించి న్యాయం జరిగేలా పోలీస్ శాఖ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అంకిత, సిఐలు బొజ్జప్ప,లక్ష్మీ కాంత్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



మహిళల సమస్యలను ఆలకిస్తున్న జిల్లా ఎస్పీ

# రాజకీయ కబ్జాదారుల నుండి పేద రైతుల భూములను కాపాడండి

**ఏపీ రైతు సంఘం డిమాండ్**

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

రాజకీయ భూబకాసురుల బారి నుండి పేద రైతుల భూములను కాపాడాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు అడపాల వేమనారాయణ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం వద్ద రైతుల ధర్నాను ఉద్దేశించి అడపాల వేమనారాయణ మాట్లాడుతూ పెనుగొండ నియోజకవర్గంలోని మునుమడుగు పంచాయతీలో వంశపార్యపర్యంగా పేద రైతులకు సంక్రమించినటువంటి భూములను రాజకీయ పలుకుబడితో కొందరు వ్యక్తులు భూములకు అక్రమ పాసుబుక్కులు, వన్ బీ లు సృష్టించి అమ్మకాలు సాగిస్తూ పేద రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. 1993 నుండి2023 వరకు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై నిరాటంకంగా బూదోపిడి కొనసాగించారని, అధికారులు చర్యలు తీసుకోకపోతే దాదాపు 300 ఎకరాల భూములు అన్యాక్రాంతమయితాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం సిపిఐ మండల కార్యదర్శి షేక్షావలి, చాంద్ భాష, లోకేష్ బాధిత రైతులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ దివ్యాంగుడు మృతి...!



పులేటిపల్లిబాబు (ఫైల్ ఫోటో)

ధర్మవరం,ఏప్రిల్27,ప్రభాతవార్త

పట్టణంలోని శాంతినగర్కు చెందిన మహబూబీబీ, లేట్ బాబాయ్య దంపతుల కుమారుడు దివ్యాంగుడు పులేటిపల్లి బాబు(28) చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందాడు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు...పట్టణంలోని గొట్లూరు సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పులేటిపల్లిబాబయ్య, రాజులు తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం ప్రైవేటు ఆస్పత్రికితరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్టు పోలీసులు తెలి పారు. దివ్యాంగుడికి వివాహం కాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు

# మరొకమారు వాయిదాపడ్డ బియ్యం బేడల వేలం

**-వేలంలో పాల్గొనేందుకు ఒక్కరు కూడా రాని వైనం**



వేలం నిర్వహిస్తున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు తదితరులు

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమవారం జరిగిన బియ్యం బేడల విక్రయ వేలం పాటదారులు లేక మరొకమారు వాయిదా పడింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కె.రాణి పర్యవేక్షణలో వేలం నిర్వహించగా డిపాజిట్ కట్టి వేలంలో పాల్గొనడానికి ఒక్కరూ కూడా రాకపోవడంతో ఈవో వేలంను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా వేలంలో దక్కించుకున్న బియ్యం బేడల బస్తాల ట్రాన్స్‌పోర్టుకు ఖర్చులు పెరుగుతాయన్న ఉద్దేశంతోనే వేలంలో పాల్గొనేందుకు ఎవరూ ముందుకు రాలేదని తెలిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మీనుగ రామకృష్ణ, ధనుంజయ ఆచారి, బొల్లినేని ఓబులేష్, ముష్టూరు ఎర్రిస్వామి, మంగళ నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి..

కొత్తచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త.

కొత్తచెరువు గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుంచి జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఏర్పాటు (సమ్మర్ క్యాంపు ప్రోగ్రాం) చేయనున్నట్లు గ్రంథాలయ అధికారి ఎంసీ రమేష్ నాయక్ తెలిపారు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు సమ్మర్ క్యాంప్ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగించే కొనేందుకు తల్లిదండ్రులు వారి పిల్లలను గ్రంథాలయాలకు పంపించాలని కోరారు ఈ శిబిరంలో ప్రతిరోజు పుస్తక పఠనం ,పుస్తక సమీక్ష, ముద్రిత కథలు చెప్పటం, కథనాలు చిత్రలేఖనం ఆటలు వంటి వాటిని నేర్పిస్తున్నట్లు గ్రంథాల అధికారి తెలిపారు.

# పిడుగుపాటుకు గురై మరణించిన వ్యక్తికి రూ.4 లక్షలు పరిహారం

**-పరిహారం మంజూరు పత్రాన్ని అందించిన మంత్రి పయ్యావుల కేశవ్**



మృతుని భార్య వరలక్ష్మికు పరిహారం మంజూరు పత్రాన్ని అందిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

పిడుగుపాటుకు గురై మరణించిన ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన బోయ వినోద్ కుటుంబానికి ప్రభుత్వం 4 లక్షల రూపాయలు పరిహారం మంజూరు చేసిందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మంత్రి మృతుడు వినోద్ భార్య వరలక్ష్మికు పరిహారం మంజూరు పత్రాన్ని అందించారు. కష్టాల్లో ఉన్నవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చాబాల మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి, టీడీపీ నాయకులు పంపాపతి స్వామి, లింగమూర్తి, అనంతయ్య, తలారి చంద్ర, గొల్ల మహేష్, ఆకుల చంద్రాయుడు, ఆటో మధు, సూరి తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మండలంలో అక్రమ ఇసుక రవాణాపై కొరడా ట్రాక్టర్లు సీజ్

పరిగి ఏప్రిల్ 27(ప్రభాతవార్త):

పరిగి మండలంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై పోలీసులు కొరడా ఝుళిపించారు. ఎస్ఐ రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లను సీజ్ చేశారు.ఘటన వివరాలు: మండల పరిధిలోగల నదులనుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారంతో ఎస్ఐ రవి కుమార్ సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక లోడుతో వెళ్తున్న పలు ట్రాక్టర్లను పట్టుకున్నారు.ఎస్ఐ రవి కుమార్ మాట్లాడుతూ: "ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు. సీజ్ చేసిన ట్రాక్టర్లపై కేసులు నమోదు చెయ్యడం జరిగింది . మండలంలో అక్రమ ఇసుక రవాణా పూర్తిగా అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడతాం" అని తెలిపారు. సీజ్ చేసిన ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపడంతో ఇసుక మాఫియాలో కలకలం రేగింది. ప్రజా సంపదను కాపాడేందుకు పోలీసులు తీసుకున్న చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మున్సిపాలిటీ నీటిలో ఎలాంటి బ్యాక్టీరియాలు కలవలేదు

**- ప్రజలు నిస్సందేహంగా నీటిని తాగవచ్చు**



నీటి పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

గుంతకల్లు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మున్సిపాలిటీ నీటిలో ఎలాంటి హానికరమైన బ్యాక్టీరియాలు కలవలేదని ఏఈ హరికృష్ణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తిలక్‌నగర్, వేద హాస్పిటల్, తదితర ప్రాంతాల్లో తాగునీటి సరఫరా జరుగుతున్న సమయంలో అధికారులు ప్రజల సమక్షంలో ఆర్సీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదుల మేరకు తాగునీటిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. నీటిలో సరిపడా క్లోరిన్ మోతాదు ఉందని ప్రజలు నిస్సందేహంగా నీటిని తాగవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కరువు పనుల....కాసులు కాజేస్తున్నారు కన్నెయ్యండి

**- పెండింగ్ వేతనాలు చెల్లించాలి, వేసవిలో కూలీలకు రక్షణ కల్పించాలి**

**- అవినీతిపై విచారణ జరిపి, కారకులపై చర్యలు తీసుకోండి**

**- జిల్లా కలెక్టర్‌ను కోరిన...వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు గోరంట్ల రాజారెడ్డి**

గోరంట్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న జిల్లా అధ్యక్షులు

ఉపాధి హామీ పథకంలో అవినీతి తిమింగలాలు లాంటి వారిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు గోరంట్ల రాజారెడ్డి కలెక్టర్‌ను కోరారు. సోమవారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఉపాధి పథకంలో జరుగుతున్న అవినీతి, కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఆగిన వేతనాలు వంటి విషయాలపై ఆయన లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాంప్రసాద్‌తో రాజారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీలో జరుగుతున్న అవినీతిపై చర్యలు వెంటనే చేపట్టి కూలీలను ఆదుకోవాలని కోరారు. కూలీలకు చెల్లించాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పనుల వద్ద తాగునీరు, నీడ, మందుల సౌకర్యం కల్పించాలని తెలిపారు. కూలీలు అడిగిన వెంటనే పని కల్పించి వలసలు ఆపాలని, నకిలీ మస్టర్లు అరికట్టి, నిజాయితీగా పనులు జరిగేటట్టుగా చూడాలని తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో బయటపడిన అవినీతిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పనులు లేక మల మల లాడుతున్న జిల్లా కూలీలకు సమృద్ధిగా పనులు కల్పించి, పై చర్యలు తీసుకుని ఉపాధి హామీ పథకాన్ని అన్ని గ్రామాల్లో అమలు చేసి వలసలను ఆపి జిల్లాను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మడకశిర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఈరలకప్ప, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత నివారణకు చర్యలు తీసుకోండి

### ఆర్డీవోకు బీజేపీ నాయకుల వినతి


ఆర్డీవో వసంత బాబుకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: వినియోగదారులకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ కళ్యాణదుర్గం నాయకులు ఆర్డీవో వసంత బాబును కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. దేశంలో, రాష్ట్రంలో సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ కొంతమంది డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు కావాలనే సమయానికి ఇండెంట్ పెట్టకుండా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని వారు ఆరోపించారు. అంతర్జాతీయంగా యుద్ధ వాతావర ణాన్ని సాకుగా చూపుతూ "నో స్టాక్" బోర్డులు ప్రదర్శించి బ్లాక్ మార్కెట్‌కు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇక కొన్ని గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు సకాలంలో సిలిండర్లు అందించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ అక్రమాలపై వెంటనే తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకుల వినతిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి స్టాక్ బోర్డులు నిర్వహించని పెట్రోల్ బంకులు, గ్యాస్ సరఫరాలో జాప్యం చేసే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజు, సీనియర్ నాయకుడు చెక్క సుబ్రహ్మ ణ్యం, అసెంబ్లీ కోకన్వీనర్ కె. గంగాధర్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి తలారి కిష్టప్ప, కురబ ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ పోటీలలో యశోద పాఠశాల విద్యార్థి ప్రతిభ...!


షూటింగ్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థిహర్షవర్ధన్

ధర్మవరం, ఏప్రిల్ 27,ప్రభాతవార్త అనంతపురంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఈనెల 26,27 తేదీలలో నిర్వహించిన 5సౌతాజోన్ షూటింగ్ బాల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ సత్తాచాటినట్టు పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ పేర్కొన్నారు. ఈ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలలో ఆరు రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయి. అయితే ఫైనల్స్లో పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్ జట్లు తలపడగా ఇందులో ఆంధ్రప్రదేశ్ జట్టు మొదటిస్థానం కైవసం చేసుకుందన్నారు. ఆంధ్రప్రదేశ్ జట్టులో యశోద పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ పాల్గొని సత్తాచాటడం విద్యార్థినిని పాఠశాలడైరెక్టర్తోపాటు ప్రిన్సిపల్ అనూప్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

## ఫర్టిలైజర్ దుకాణాల సమస్యలను పరిష్కరించండి

### ఫర్టిలైజర్ సంఘము అధ్యక్షులు చాంద్ బాషా



స్వచ్ఛందంగా ఎరువు దుకాణాలు బందు

కనేకల్లు ఏప్రిల్ 27 ప్రభాతవార్త యూరియా డీలర్లు ఫర్టిలైజర్ షాపు యజమానులకు యూరియా డిఏపి కి లింకు ఎరువులుగా అవసరం లేని అమ్ముడుపోని ఎరువులను అంటగడుతున్నారని దీనివలన మేము నష్టపోతున్నామని కనేకల్ ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు చాంద్ బాషా అన్నారు. కనేకల్ ఫర్టిలైజర్ షాప్ యజమాన్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం తాసిల్దార్ బ్రహ్మయ్యకు వ్యవసాయ అధికారి జగదీష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కనేకల్లు ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు చాంద్ భాష మాట్లాడుతూ మా సమస్యలను పరిష్కరించాలంటూ అనేకల్ ఫర్టిలైజర్ షాపులు స్వచ్ఛందంగా బంధు నిర్వహించామన్నారు. ఎరువులపై డీలర్లు డెలివరీ చార్జీలు లేకుండా షాపులకు ఎరువులను పంపిణీ చేయాలని వారి డిమాండ్‌చేశారు. యూరియా డిఏపులకు లింకు ప్రొడక్ట్‌గా షాపుల్లో అమ్ముడుపోని ఎరువులను బలవంతంగా అంటగడుతున్నారన్నారు. పై సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని తాసిల్దార్ బ్రహ్మయ్యకు వ్యవసాయ అధికారి జగదీష్ బాబుకు వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ షాపు యజమానులు మహేష్ గుప్తా సుబ్బయ్య శెట్టి నాగరాజు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ రే ల్యాబ్, బ్లడ్ స్టోరేజ్ రూమ్ ప్రారంభం


ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ శివరాంరెడ్డి

వజ్రకరూరు ఏప్రిల్ 27 ప్రభాత వార్త మండలంలోని కొనకొండ్ల గ్రామని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్ రే, ల్యాబ్ , బ్లడ్ స్టోరేజ్ రూమ్ లను సోమవారం ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి ప్రారంభించారు. రెండేళ్ల క్రితం నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఎక్స్ రే రూము, ల్యాబ్ రూము, బ్లడ్ స్టోరేజ్ రూమ్ లను అన్ని పరికరాలతో పూర్తిగా అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సొంత గ్రామమైన కొనకొండ్లలో ఆసుపత్రి నిర్మించడానికి తమ భూమిని ఉచితంగా ఇచ్చామని, అన్ని సౌకర్యాలతో 40 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దామని, అన్ని విభాగాల వైద్యులు కూడా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ప్రారంభించి అందుబాటులోకి తెచ్చిన సౌకర్యాలతో రోగులకు మరింత మెరుగైన వైద్యం అందజేయడానికి ఉపయోగపడతాయని తెలిపారు. అంతేకాకుండా చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఈ సౌకర్యాలు లేక ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లేవారని, వివిధ టెస్టుల పేర్లతో ప్రైవేటు హాస్పిటల్స్ వారు పేదవారిని దోచుకుంటున్నారన్నారు. ఇకపై వారికి ఆ కష్టాలు ఉండవని, కొనకొండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు టెస్టులన్నీ ఉచితంగా చేయడంతో పాటు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇ .యం.లలిత, జనరల్ సర్జన్ డాక్టర్ ఎర్రి స్వామి రెడ్డి, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హర్షద్ అలీఖాన్, గైనకాలజిస్ట్ డాక్టర్ శివాని, దంత వైద్య నిపుణులు డాక్టర్ హరి ప్రియ, ఆయుష్ విభాగం డాక్టర్ పద్మశ్రీ, హెడ్ నర్స్ వెంకటసుబ్బమ్మ, వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో దర్శనమిచ్చిన నో స్టాక్ బోర్డులు..!

### -పెట్రోల్, డీజిల్ కోసం అవస్థలుపడ్డ వాహనదారులు

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త


ఉరవకొండలోని ఒక పెట్రోల్ బంకులోకి వాహనాలు రాకుండా కట్టేలను అడ్డుగా వేసిన దృశ్యం

వరుసగా రెండో రోజు కూడా ఉరవకొండ మండలంలోని పెట్రోల్ బంకులవద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. కొన్ని పెట్రోల్ బంకులవద్ద నో స్టాక్ బోర్డులతోపాటు వాహనాలు బంకు ఆవరణంలోకి రాకుండా కట్టెలు, ఇతరత్రా సామాగ్రిను అడ్డంగా ఉంచడంతో వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కొన్ని పెట్రోల్ బంకుల్లో అరకొరగా ఉన్న స్టాక్ కూడా ఆదివారం రాత్రికే ఖాళీ అయిందని సమాచారం. అయితే మధ్యాన్నం తరువాత కొన్ని పెట్రోల్ బంకులకు పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లు వచ్చాయన్న సమాచారంతో చిన్న, వాహనదారులు బారులు తీరి కనిపించాయి. ఒకవైపు అధికారులు మాత్రం ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రకటనలు గుప్పిస్తుండగా క్షేత్రస్థాయిలో మాత్రం కొరత కారణంగా పెట్రోల్ బంకులు కొన్ని మూతపడ్డాయి. క్షేత్రస్థాయిలో పెట్రోల్, డీజిల్ కొరతను బంకుల యజమానులు సృష్టిస్తున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదే జరుగుతుంటే బంకుల యజమానులపై ఎందుకు చర్యలు తీసుకొని వినియోగదారులకు ఇబ్బందు దూరం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ కొరతను తీర్చండి

### -పీజీఆర్ఎస్‌లో విన్నవించిన సీపీఎం నాయకులు

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త


తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు సమస్యను వివరిస్తున్న సీపీఎం నాయకులు

ఉరవ కొ ండ ప్రాంతంలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ కొరత రోజు రోజుకూ అధికమవుతోందని వెంటనే పరిష్కరించాలని సీఎం నాయకు లు సోమవారం పట్ట ణంలోని మండల తహ శీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రంగారెడ్డి మాట్లాడుతూ మండలంలో పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం కొరత లేదని ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. మండలంలోని ప్రతి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు అవసరానికి తగ్గట్టు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనేక పెట్రోల్ బంకుల్లో నిబంధనలకు అనుగుణంగా ఉండాల్సిన గాలియంత్రాలు, బాత్‌రూమ్, లెట్రిన్లసౌకర్యాలు కలిపంచాలన్నారు. పౌర సరఫరాలశాఖ అధికారులు కనీసం నెలకు ఒకరోజైనా పెట్రోల్ బంకులను తనిఖీ చేసి సౌకర్యాల కల్పనకై కచ్చితమైన ఆదేశాలు జారీ చేసి వాటి అమలును పర్యవేక్షించాలన్నారు. వంట గ్యాస్ కొరత రోజు రోజుకూ తీవ్రమవుతోందని 45 రోజులు పూర్తి అయితేగాని గ్యాస్ సిలెండర్ బుక్ కావడంలేదని దీంతో గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కమర్షియల్ గ్యాస్ బుకింగ్ గణనీయంగా తగ్గించారని దీంతో అనేక హోటళ్లు, రెస్టారెంట్లు మూతబడ్డాయన్నారు. సిలెండర్ల బ్లాక్ మార్కెటింగ్‌ను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిద్దప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మే నెల నుండి ఎఫ్‌పీ షాపుల్లో గోదుమ పిండి పంపిణీ

### -ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఎఫ్‌పీ షాపు డీలర్ల సంఘం కృతజ్ఞతలు

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మే నెల నుండి ఉరవకొండ మండలంలోని ఎఫ్‌పీ షాపుల్లో రేషన్ కార్డు లబ్దిదారులకు రాయితీతో గోదుమ పిండి పంపిణీ చేయడం జరుగుతుందని ఎఫ్‌పీ షాపు డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జి.బందయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీల్లోని ఎఫ్‌పీ షాపులకు గోదుమ పిండి సరఫరా అవుతోందని ఉరవకొండ మండలానికి గోదుమ పిండి సరఫరా జరుగడంలేదన్న విషయాన్ని ఇటీవల రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీంతో మంత్రి వెంటనే స్పందించి పౌరసరఫరాలశాఖ అధికారులతో మాట్లాడి మండలానికి గోదుమ పిండిను మంజూరు చేయించారని మంత్రికు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కేజీ గోదుమ పిండి 70 రూపాయలుగా ఉందని ఎఫ్‌పీ షాపుల్లో ప్రభుత్వం కేజీ 20 రూపాయలకే పంపిణీ చేయడం జరుగుతుందని రేషన్‌కార్డు లబ్దిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం నాయకులు పెద్దకోట్ల శ్రీనివాసులు ఉన్నారు.

## గుంతకల్లులో ప్రత్యక్షమైన అదృశ్యమైన బాలుడు

### - బాలుడి తండ్రికి అప్పగించిన పోలీసులు


బాలుడు కార్తీకేయ వద్ద పోలీసులు

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త గత మూడు రోజులుగా కనబడకుండా పోయిన ఉరవకొండ పట్టణానికి చెందిన 7వ తరగతి విద్యార్థి కార్తికేయ ఆచూకీ లభ్యమైంది. గుంతకల్లులో బాలుడిని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో కసాపురం పోలీసులు అక్కడికి చేరుకొని బాలుడిని తమ ఆధీనంలోకి తీసుకొని సురక్షితంగా బాలుడి తండ్రి గురు ప్రసాద్‌కు అప్పగించారు. మూడు రోజుల క్రితం ఇంటి నుండి ఏటో వెళ్లిపోయిన బాలుడి కోసం తండ్రితోపాటు బంధువులు విస్తృతంగా గాలింపు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

## ఎరువులు, పురుగుల మందులు, విత్తన డీలర్ల బంద్ విజయవంతం

### -వివిధ డిమాండ్లు ఇప్పటికైనా పరిష్కరించాలన్న అసోసియేషన్


ఉరవకొండలో బంద్ నిర్వహిస్తున్న ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల డీలర్లు

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వివిధ డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ ఎరువులు, పురుగుల మందులు, విత్తన డీలర్లు చేపట్టిన ఒకరోజు భారత్ బంద్ కార్యక్రమం సోమవారం ఉరవకొండలో విజయవంతం అయింది. గత కొన్ని దశాబ్దాలుగా డీలర్ల విన్నపాలను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వ విధి విధానాలకు నిరసనగా పట్టణంలోని దుకాణాలన్నింటిని మూసివేసిన దుకాణాల యజమానులు ఆందోళన నిర్వహించారు. ప్రధానంగా లింక్ ప్రాడెక్ట్ లేకుండా ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎరువుల రవాణాపై అవుతున్న ఖర్చులపై తయారీదారులు స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. పెరిగిన రవాణా భారంతో తాము నష్టపోతున్నామన్నారు. ప్రధాన ఎరువులతోపాటు అనవసరమైన ఉత్పత్తులను బలవంతంగా అంటగట్టే విధానాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానంవల్ల అనవసరపు నిల్వలు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉద ృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా వైస్ ప్రసిడెంట్ ఎం.గంగాధర్, సీనియర్ డీలర్లు త్రివేణి భీమన ్న, మోహన్, మస్తాన్‌వలి, నాగమల్లి ఓబులేష్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## పుల్లా నారాయణ పల్లిలో సీతా రామాంజనేయ స్వామి, పెద్దమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ట వేడుకలు

### రైతు సంబరాలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి


ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న సీతారామాంజనేయ స్వామి

తాడిమర్రి ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)


రాత్రి దూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి

మండల పరిధిలోని పుల్లా నారాయణ పల్లి గ్రామంలో సోమవారం శ్రీ సీతా రామాంజనేయ స్వామి మరియు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గత మూడు రోజులుగా నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా సర్వాంగ సుందరంగా నిర్మించిన స్వామి వారి నూతన ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు, గోపూజ, శాంతి పూజ, ధ్వజస్తంభ ప్రతిష్ట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సీతారామాంజనేయ మరియు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర వైసీపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కి పుల్లా నారాయణ పల్లి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గజమాల తో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతులమీదుగా రైతు సంబరాలు రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభించారు. విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా నిర్వహించిన. రామనామ జపం, చెక్కభజన, తదితర సాంస్క ృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు మండలంలోని అనేక గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై సీతా రామాంజనేయ స్వామి మరియు పెద్దమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వేడుకలకు హాజరైన భక్తులకు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతు సంబరాల జనరల్ కేటగిరీకి సంబంధించిన పోటీలలో గ్రామస్తులు నగదు బహుమతులు పంపిణీ చేశారు. తోపుదుర్తి గ్రామానికి చెందిన కే చెన్నప్ప వృషబాలు మొదటి బహుమతి 50వేల రూపాయలు, ఉరవకొండ మండలానికి చెందిన గాలి సీనయ్య రెండో బహుమతి 40 వేల రూపాయలు, పుల్లా నారాయణ పల్లికి చెందిన పి అమర్నాథ్ రెడ్డి మూడో బహుమతి 30 వేల రూపాయలు, కర్ణాటక బళ్లారి కి చెందిన ఆనంద రెడ్డి నాలుగ వ బహుమతి 20వేల రూపాయలు, రాయదుర్గం చెందిన వీరేష్ యాదవ్ ఐదవ బహుమతి 10 వేల రూపాయలు గెలుపొందాయి.

## సమస్యలు పరిష్కరించాలని ఎరువుల దుకాణాలు బంద్

### - ఎరువుల దుకాణాలను బంద్ చేసిన నిరసన వ్యక్తం చేశారు

అగళి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



ఎరువుల దుకాణాలను బంద్ చేసిన దృశ్యం

ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, డీలర్ అసోషియేషన్ వారు పిలుపుమేరకు అగళి మండలంలో ఉన్నఎరువుల దుకాణాలనుబంద్ చేసినిరసన వ్యక్తం చేశారు. మా సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. ఎరువులుత్పత్తి దారులు ఎరువులపై ఎఫ్ఓఎల్ ఇవ్వనందుకు, ఎస్ అండ్ డి లింక్ ప్రాడక్ట్ స్ అధికంగా అంటగడుతున్నందుకు నిరసనగా ఎరువుల అమ్మకం దారులు నిరసన వ్యక్తం చేశారు. ఎరువులు, పురుగు మందులు, విత్తన శాపులపై సమస్యలను ఎరువుల ఉత్పత్తి దారులు ప్రభుత్వం పరిష్కరించేంత వరకు ఈ నిరసన కొనసాగుతుందని వారు ఈ సందర ్భంగా తెలియజేశారు. కావున ఈ విషయంలో మన రాష్ట్రడీలర్లు అసోషియేషన్ మద్దతు తెలియజేయాలని కోరారు. ముమ్ముందు విత్తనాలపై, పురుగులమందులపైన ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉన్న యెడల ఆల్ ఇండియా అసోషియేషన్ ఈ విధంగానే చర్యలు చేపడుతుందని తెలిపారు. నిరసనలో అగళికి చెందిన రామప్ప, ఇతర వ్యాపారులు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు.

## పెట్రోల్ బంకుల్లో అక్రమాలకు చెక్

### ప్రతి బంక్‌కు ఒక విఆర్ఓ నియామకం

పరిగి ఏప్రిల్ 27(ప్రభాత వార్త):


తనిఖీలు నిర్వహిస్తున్న మండల తహసీల్దార్

పరిగి మండలంలో పెట్రోల్, డీజిల్ అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు రెవెన్యూ శాఖ చర్యలు ముమ్మరం చేసింది. సోమవారం తహసీల్దార్ పరిగి గ్రామంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో ముఖ్యాంశాలు: 1. యజమానులకు ఆదేశాలు: పెట్రోల్ బంక్ ఓనర్లు/మేనేజర్లకు అసాధారణ అమ్మకాలు జరపవద్దని, హోర్డింగ్ చేయవద్దని, ఖినో స్టాక్ఖి బోర్డులు పెట్టవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 2. స్టాక్ వివరాలు సేకరణ: రెండు బంకుల నుంచి ప్రస్తుత పెట్రోల్, డీజిల్ స్టాక్ వివరాలను రికార్డు చేసుకున్నారు. 3. పర్యవేక్షణకు విఆర్ఓ పరిగి మండలంలో మొత్తం 4 పెట్రోల్ బంకులు ఉన్నాయి. ప్రతి బంక్‌కు ఒక విఆర్ఓ ని నియమించి రోజువారీ అమ్మకాలు, స్టాక్ పరిస్థితిని పర్యవేక్షించాలని నిర్ణయించారు. తహసీల్దార్ స్పందన: "ప్రజలకు ఇబ్బంది కలగకుండా పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉండాలి. కృత్రిమ కొరత సృష్టించి రేట్లు పెంచితే కఠిన చర్యలు తీసుకుంటాం. విఆర్ఓలు ప్రతి రోజూ బంక్‌లను మానిటర్ చేస్తారు" అని తహసీల్దార్ పరిగి మండలం తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మండలంలో పెట్రోల్ బంకుల్లో జరిగే అక్రమాలకు చెక్ పడుతుందని వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి : కన్వీనర్ వన్నా రెడ్డి


మాట్లాడుతున్న కన్వీనర్ వన్నారెడ్డి రెడ్డి

కనేకల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని బూత్ కమిటీ సభ్యులకు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజు సూచించారు. కనేకల్ పట్టణ పరిధిలోని బూత్ 131, 133, 134 పరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత స్థాయి చర్చా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఆయా బూత్‌లలో గత ఎన్నికల్లో పార్టీకి ఆశించిన మెజార్టీ రాకపోవడం, ముఖ్యంగా ఇతర పార్టీకి వచ్చిన ఆధిక్యం కొనసాగుతున్న నేపథ్యంలో పరిస్థితులను సమీక్షించేందుకు ఈ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన స్థానిక నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు కలిసి గ్రౌండ్ లెవెల్‌లో పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించారు. బూత్ వారీగా పార్టీ బలహీనతలు, ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, స్థానిక సమస్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఓటర్లతో నేరుగా కలిసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు. సమావేశంలో భాగంగా అక్కడి ప్రజలను ప్రత్యక్షంగాకలిసి వారిఅభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న ప్రాధాన్య సమస్యలు ఏమిటి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఏవి అనే అంశాలపై వివరంగా విచారించారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలను గమనించి, వాటి పరిష్కారానికి పార్టీ తరఫున చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు. ఇక ముందు బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రతి ఓటరుతో అనుబంధం పెంపొందించడం, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై కార్యాచరణ రూపొందించారు. ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలని, ప్రజల సమస్యలపై స్పందిస్తూ పార్టీకి మద్దతు పెంచాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, చెరువు సంఘం అధ్యక్షులు బి టి రమేష్ బ్యాంకు అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8 ఏళ్ల భూ తగాదాకు తెర

### అన్నదమ్ములకు 1బీ పట్టాలు అందజేత

పరిగి ఏప్రిల్ 27(ప్రభాత వార్త ):


పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తున్న తహసీల్దార్ హసీనా సుల్తానా

పరిగి మండలం కొడిగేనహళ్లి రెవెన్యూ గ్రామంలో 2016 నుంచి అన్నదమ్ముల మధ్య నలుగుతున్న పట్టా భూమి వివాదానికి తహసీల్దార్ మధ్యవర్తిత్వంతో ఎట్టకేలకు పరిష్కారం లభించింది. అసలు వివాదం ఏంటి? కొడిగేనహళ్లి గ్రామానికి చెందిన కుటుంబంలో అన్న, తమ్ముల మధ్య పట్టా భూమి విషయంలో 2016 నుంచి తగాదా నడుస్తోంది. పంపకాలు సక్రమంగా జరగకపోవడంతో మ్యుటేషన్ కాక, పట్టాదార్ పాసుబుక్ రాక రైతులు ఇబ్బంది పడ్డారు. తహసీల్దార్ చొరవతో పరిష్కారం విషయం తహసీల్దార్ దృష్టికి రావడంతో ఇరువర్గాలతో మాట్లాడి మధ్యవర్తిత్వం వహించారు. ఇరువురి అంగీకారంతో భూమిని సర్వే చేయించి, హద్దులు నిర్ణయించారు. అనంతరం మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేయించారు. 1బీ పట్టాలు జారీ సర్వే పూర్తయి, రికార్డులు సరిచేసిన తర్వాత బాండ్ పేపర్ మీద ఇంటిగ్రేటెడ్ బుక్‌లెట్ (1బీ ) లు జారీ చేశారు: రైతుల హర్షం 8 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారమై, బాండ్ పేపర్ 1బీ కాపీలు చేతికి అందడంతో రైతు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. "తహసీల్దార్ చొరవ తీసుకోబట్టే మా గొడవ తీరింది. ఇక పాసుబుక్ వస్తే రుణాలు, పథకాలు అన్నీ వర్తిస్తాయి" అని బాధితులు తెలిపారు. రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించి రైతుల సమస్యలు పరిష్కరిస్తే గ్రామాల్లో భూ తగాదాలు తగ్గుతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య తలెత్తకూడదు

### - స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్

పావగడ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

పావగడ నియోజకవర్గంలోని ఏగ్రామంలోకూడా త్రాగునీటిసమస్య తలెత్తకుండా గ్రామపంచాయతీ అభివృద్ధిఅధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికఎమ్మెల్యే, తుముల్‌అధ్యక్షుడు హెచ్‌వివెంకటేష్ పిడిఓలకు సూచించారు. సోమవారం తాలూకా పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కెడిపిసమావేశంలోపాల్గొని తాలూకాలోనిసమస్యలపైనా, అభివృద్ధి కార్యక్రమాల పైనా అధికారులతో చర్చించారు. తాలూకాలో త్రాగునీటి సమస్య ఉండకూడదని మరోసారి హెచ్చరించారు. పిడిఓలు ప్రతి గ్రామంలోనూ ప్రతిరోజు పర్యటించాలని అక్కడి ప్రజలకు మూలభూత సౌకర్యాలను కల్పించాలని స్వచ్ఛతను కాపాడాలని సూచించారు. జనజీవన్ మిషన్ నీళ్లు కొన్ని గ్రామాలకు రాలేదని పిడిఓ లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పిడిఓలు ఆయా గ్రామ పంచాయతీ హెడ్ క్వార్టర్స్ లోనే ఉండాలని సరిగా పనిచేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాలూకాలో జలజీవన్ మిషన్ పనుల తీరుపై అధికారులతో చర్చించారు. తాలూకాలోని సమస్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించి వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రవి, ఈవో మధుసూదన్, గ్యారెంటీ యోజన అనుష్టాన సమితి అధ్యక్షుడు పావణ్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వృద్ధుడు ఆత్మహత్య

గుత్తి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త


వృద్ధుడు మృతి చెందిన దృశ్యం

గుత్తి మరియు తురకపల్లి రైల్వే స్టేషన్ల నడుమ చంద్రగిరి సింగరయ్య (66) అనే వృద్ధుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మున్సిపాలిటీ పరిధిలోని సూరసింగనపల్లి కాలనీలో నివాసం వుంటున్న ఇతను గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. జీవితంపై విరక్తి చెందిన ఆయన ఆత్మహత్యకు పాల్పడినట్లు జీఆర్‌పి హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు...!

### రూ.10000 నగదు, స్వాధీనం...!

గుమ్మఘట్ట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

గుమ్మఘట్ట మండల పరిధిలోని 75 వీరాపురం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్టు సమాచారం రావడంతో గుమ్మఘట్ట ఎస్సై చిన్న రాయుడు సిబ్బందితో దాడులు చేసి ఐదు మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.10000 నగదు, స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై చిన్న రాయుడు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

